01ATP04F_01ATP04F.qxd 04-05-2026 PM 11:10 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 05 మే 2026 పేజీలు: 04

ఎక్కడుంది జలధార.. కనిపించదా కన్నీటిధార..!

- గొంతెండుతున్నా..చెట్లువాడుతున్నా..అధికారుల చోద్యం - చెరువు మట్టిపై ఉన్న శ్రద్ధ..చెరువును నింపడంలో లేదేం ? - ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని వైకాపా శ్రేణుల ఆందోళన

ర్యాలీగా నిరసనలో పాల్గొన్న వైకాపా నాయకులు, కార్యకర్తలు , వినతి పత్రం అందజేస్తున్న వైకాపా నాయకులు

యాడికి(తాడిపత్రి), మే4, ప్రభాతవార్త:

ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యాడికి పర్యటన సందర్భంగా నిర్వహించిన జలధార కార్యక్రమం ప్రచారానికే తప్ప కర్షకుల కన్నీటి ధారను తీర్చడంలో పూర్తిగా విఫలమైందని, యాడికి మండలంలో నెలకొన్న సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని డిమాండు చేస్తూ సోమవారం వైకాపా నాయ కులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. స్థానిక వైకాపా కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చి నిరసన నినాదాలతో హోరెత్తించారు. గొంతెండుతోంది గుక్కెడు నీళ్లు పోయండని, పండ్లతోటలు ఎండిపోతున్నాయి.. కనికరించండి అంటూ నినాదాలు చేశారు. పండ్లతోటల రైతులు పండ్లతోటలను కాపాడుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని, నీటి వనరులున్న చోట నుంచి రైతులకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా రాయలచెరువు చెరువు నింపడం, ఎక్కువ సమయం యాడికి కాలువకు నీటిని విడుదల చేయడం వంటి చర్యలు చేపట్టి ఉంటే ప్రస్తుతం రైతులు ఈ పరిస్థితి దాపావు దాపురించేది కాదని వైకాపా నాయకులు అన్నారు. తెదేపా నాయకులకు రాయల 'చెరువు' మట్టి మీద ఉన్న శ్రద్ధ ఆ చెరువును నీటితో నింపడంలో లేదని వారు ఎద్దేవా చేశారు. 2002లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న పరిస్థితుల్లో కడప జిల్లా సింహాద్రిపురం మండలంలోని పండ్ల తోటల రైతులను కాపాడేందుకు అప్పటి కలెక్టర్ జయేస్ రంజన్ తీసుకున్న ప్రత్యేక చొరవ రైతుల మదిలో చిరస్థాయిగా నిలిచి పోయిందని వైకాపా నాయ కులు తెలిపారు. పండ్ల తోటలు ఎక్కువగా ఉన్న అన్ని గ్రామాలకు అనుకూలంగా ఒక సంపు ఏర్పా టు చేసి, విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేసి అందులోకి నీటిని నింపి అక్కడి నుంచి రైతులు ఉచితంగా ట్యాంకర్ల ద్వారా పండ్ల తోటలకు తోలుకునేలా ఆ కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసు కోవడంతో వేలాది ఎకరాల పండ్లతోటలు, వందలాది మంది ఉద్యాన రైతులు తీవ్రంగా నష్టపోకుండా బయట పడ్డారని ఈ సందర్భంగా వైకాపా నాయ కులు గుర్తు చేశారు. యాడికి మండలంలో నెలకొన్న సాగు, తాగునీటి సమస్య తీవ్రతను అధికారులు గుర్తించక పోవడం విడ్డూరంగా ఉందని, కోను ప్పలపాడు, చింతలాయపల్లి, కేశపరాయునిపేట తదితర గ్రామాల్లో రైతులు పడుతున్న పాట్లను ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకొని పోకపోవడం బాధాకరమని పలువురు నాయకులు తెలిపారు. యాడికి మండల పండ్లతోటల రైతుల అవస్థలను జిల్లా కలెక్టరు స్పందించేలా ఆయన దృష్టికి తీసుకొని పోవాలని వారు స్థానిక అధికారులకు వినతి పత్రం అంద జేశారు. మండల స్థాయి పీజీఆర్ఎస్‌కు మంగళం పాడినట్లు స్థానిక రెవెన్యూ అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోడంతో సిబ్బందికి వినతి పత్రమిచి వారు వెనుది రిగారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనరు సంజీవ రాయుడు, సీనియర్ నాయకులు వెన్నపూస వెంకట్రామిరెడ్డి, బొం బాయి రమేష్ నాయుడు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, మహిళా నాయకురాలు లక్ష్మిదే వి, నాయకులు ఉమ్మడి రామాంజనేయులురెడ్డి, తలారి నాగేష్, శివప్రసాద్, ఉపేంద్రగౌడ్, రామమోహన్, పఠాన్ ఫరూక్, నాగేంద్రరెడ్డి, కొట్టె వెంకట్రామిరెడ్డి, రాగుల వెంకట్రామిరెడ్డి, చిక్కేపల్లి అశోక్, బాలగంగ య్య, లక్షుంపల్లి శశి, కొమ్మ ప్రసాద్‌రెడ్డి, పంపిరెడ్డి, పిన్నేపల్లి మురళి, జిలాన్, రంగనాయకులురెడ్డి, ఆదినారాయణరెడ్డి, రంగా రాయల్, కుంద నకోట వెంకట్రామిరెడ్డి, నగరూరు నాగేశ్వరరెడ్డి, మనోహర్‌రెడ్డి(బుజ్జి), నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తక్షణ చర్యలు

- కొకుంట్లలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో మంత్రి పయ్యావుల కేశవ్

- జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీల స్వీకరణ

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ , మహిళలతో సమస్యలు తెలుసుకొంటున్న మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజలతో కలిసి భోంచేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, మే 4 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్రఆర్థిక, ప్రణాళిక, వాణిజ్యపన్నులు, శాసనసభ వ్యవ హారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఆయన ఉరవకొండ మండలపరిధిలోని తన స్వగ్రామం పెద్దకొకుంట్ల గ్రామంలో ప్రజా సమ స్యల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్) నిర్వహిం చారు. ప్రజా దర్బార్ కార్యక్ర మంలో భాగంగా జిల్లా నలుమూ లల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీ లు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర ర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకొంటున్నామన్నారు.

తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో వచ్చిన సమస్యల ను పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని మంత్రిపయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

ప్రజలతో కలిసి కబుర్లు చెప్పుకుంటూ భోంచేసిన మంత్రి : పీజీఆర్ఎస్ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజలకు రాష్ట్ర ఆర్థిక మంత్రి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో కలిసి ఆయన కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ భోంచేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి హోదాలో ఉండి కూడా సామాన్యుడిలా నేలపై కూర్చొని భోంచేసిన మంత్రి పయ్యావుల కేశవ్ నిరాడంబరత, సరళ జీవన విధానానికి నిదర్శనమని ఈ సందర్భంగా ప్రజలు అభిప్రాయపడ్డారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వంద రోజుల ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు

- ప్రైవేటుకు దీటుగా పదిలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

- ఉత్తమ మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు స్కూల్ బ్యాగులు బహుమతిగా అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు , సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మే 4 ప్రభాతవార్త

కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారాలోకేష్ ప్రభుత్వపాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుకు ప్రత్యేకచర్యలుతీసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తున్నారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రతి మండలం నుంచి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా కాలేజ్ బ్యాగులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్, నాణ్యమైన యూనిఫాంలు, పుస్తకాలు, షూస్ వంటి సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగిందన్నారు. అలాగే"తల్లికి వందనం" పథకం ద్వారా ఒకే కుటుంబంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున అందజేస్తూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం అమలు చేసిన వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక ఫలితంగానే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. గత ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తుపై సరైన దృష్టి పెట్టలేదని విమర్శించారు. నారా లోకేష్ స్ఫూర్తితో కళ్యాణదుర్గం ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న పాలవాయి పాఠశాలను ఎస్సార్సీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.65 లక్షలతో పూర్తి చేశామని, శెట్టూరు ఉన్నత పాఠశాలకు రూ.55 లక్షల విలువైన డెస్కులు అందించామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలనే ఉద్దేశంతో కేపీఎల్ (కళ్యాణదుర్గం ప్రీమియర్ లీగ్) నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొల్ల వెంకటేశులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయండి - ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, మే 04, ప్రభాతవార్త

స్వర్ణ పుట్టపర్తి బ్రోచర్స్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే మాజీ మంత్రి అధికారులు

స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధనలో భాగంగా నియోజకవర్గ అభివృద్ధిపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, ఆరు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, పబ్లిక్ హెల్త్ డీఈ నరసింహమూర్తి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో స్మశాన వాటికల కోసం తగిన స్థలాలను గుర్తించాలని, బంగారు కుటుంబాలను గుర్తించి నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు చేరేలా చూడాలని సూచించారు.

రేషన్ దుకాణాల ద్వారా పేదలకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో త్రాగునీరు, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రజా గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పన్నుల వసూళ్ల పెంపు కోసం ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి ఆదాయాన్ని పెంచాలని సూచించారు. "పుట్టపర్తి అభివృద్ధి నా లక్ష్యం" అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆర్డిఓ సువర్ణ కోరారు.

ఆకట్టుకుంటున్న పయ్యావుల ప్రజా దర్బార్

- జనంతో కిటకిట లాడుతున్న కౌకుంట్ల గ్రామం

- జనం సమస్యలను ఓపిగ్గా వింటున్న మంత్రి పయ్యావుల కేశవ్

- అర్జిదారులతో కలిసి భోజనాలు,అల్పాహారం

అనంతపురం,మే 4, (ప్రభాత వార్త బ్యూరో)

ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొందరు ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలు వినేందుకు పెద్దగా ఆసక్తి చూపరు.ఎక్కువ సమయం కేటాయించరు.కొందరు అయితే అందరూ ఎదుట కార్య కర్తలు వెలికికిగా మాట్లాడుతుంటారు. పార్టీ కోసం ఎంతో కష్టపడినా గుర్తింపు లేదని కొన్ని నియోజక తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి వ్యక్తం చేస్తుంటారు. అయితే ఉరవకొండ శాసన సభ్యులు , రాష్ట్ర రెవెన్యూ మంత్రి పయ్యావుల కేశవ్ రూటే వేరు.. జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు తన సొంత నియోజకవర్గం ఉరవకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యకర్తలు, నాయకులను తరచూ కలుసుకునేందుకు అవకాశం ఇచ్చి వారి సమస్యలను ఓపిక వింటున్నారు. అనంతపురం లో గాని, తన స్వగ్రామం కౌకుంట్ల లో గానీ రోజంతా గడపటం ఆనవాయితీ పెట్టుకొంటారు. గత రెండు మూడు నెలలు బడ్జెట్ సమావేశాల వల్ల మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గ ప్రజలతో తక్కువ గడిపాడని , మిగతా నెలలో తరచూ ప్రజలతో కలుసుకుంటూ ప్రజా సమస్యల వింటూ వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నారు. మంత్రి రాజధాని లో ఉన్నప్పుడు ఆయన సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు (పయ్యావుల సీనప్ప) నియోజకవర్గ సమస్యల పరిష్కార విషయంలో ప్రజలతో కలుసుకుంటూడని, అధికారులకు కూడా ఫోన్ చేసి చెప్తుంటారు. జిల్లాలో పలువురు ఎమ్మెల్యేలు ప్రజా సమస్యల విషయంలో స్పందిస్తున్నప్పటికీ కొందరు పట్టించుకోని వారు కూడా ఉన్నారు. సొంత లాభాలను తీసుకునేందుకు ఎక్కువ దృష్టి పెట్టేవారు ఉన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో కీలక మంత్రిగా ఉన్న పయ్యావుల కేశవ్ మాత్రం ఉరవకొండ నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులను తరచూ కలుసుకొని వారి సమస్యలను పరిష్కరించడం విశేషం. ఉరవకొండ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామము మంత్రి స్వగ్రామం. సోమవారం రోజు ఉదయం నుంచి రాత్రి వరకు అదే గ్రామంలో మంత్రి కేశవ్ ప్రజలతో గడిపాడు. మధ్యలో రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో మాట్లాడుతూనే జిల్లాలో మంచినీటి సమస్యపై సంబంధితఅధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించాడు. వేసవిలో నీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లాకలెక్టర్‌తో పాటు సమ్మె అధికారులకు ఆదేశాలు ఇచ్చాడు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ప్రజల కలుసుకుని వారి అర్జీలను తీసుకొని ఓపిక వారి సమస్యలను విని వాటి పరిష్కారం కోసం ప్రయత్నించడం కనిపించింది. పరిష్కారం అయ్యే అవకాశం లేని సమస్యల విషయంలో నిర్మొహమాటంగా మంత్రి వారికి చెబుతున్నట్లు తెలియ వచ్చింది. సోమవారం ప్రజలతో మంత్రి ప్రజా దర్బార్ నిర్వహించిన తీరు హృదయాన్ని హత్తుకునే ఆత్మీయ ఘటనగా చెప్పవచ్చు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఉరవకొండ నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజల కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ చేయించారు. ప్రజా దర్బార్ తో పాటు అనంతరం ప్రజలతో కలిసి కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేశారు.రాష్ట్రానికి ఆర్థిక మంత్రిగా ఉన్నప్పటికీ, అత్యంత సామాన్యుడిలా నేలపై, అరువుల పై కూర్చొని ప్రజలతో అన్నం పంచుకోవడం మంత్రి పయ్యావుల కేశవ్ నిరాడంబరతకు నిదర్శనం అని చెప్పవచ్చు. కౌకుంట్ల గ్రామంలో అర్జీదారులకు ప్రత్యేకంగా ఇంటి వద్ద చేసిన భోజనము, అల్పాహారాలను వారితో కలిసి బయట కూర్చుని మంత్రి తీసుకోవడం, ఆ సమయంలో కూడా సామాన్య కార్యకర్తలు, నాయకులతో ఆ ప్రాంత సమస్యలను చర్చిస్తూ గడపడం గమనించదగ్గ విషయం.

ఇదే విధంగా అందరూ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు తరచూ వారి వారి నియోజకవర్గ సమస్యలను వినేందుకు, వాటి పరిష్కారం కోసం చొరవ బాగుంటుంది. ఇది ఇలా ఉండగా ప్రజా దర్బార్ లో పయ్యావుల కేశవ్ సోమవారం రోజు కౌకుంట్ల గ్రామంలో ఉరవకొండ టౌన్, ఉరవకొండ, కూడేరు, వజ్రకరూరు, విడపనకల్లు, బెలుగుప్ప మండలాలకు సంబంధించి మొత్తం 101 మంది లబ్ధిదారులకు రూ.36,16,476/ లక్షలు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం విశేషం. మండలాల వారిగా లబ్ధిదారులు మంత్రి తో ఫోటోలు తీయించుకొని చెక్కులు తీసుకోవడం కనిపించింది. ఈ సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కు, మంత్రి పయ్యావుల కేశవ్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉండగా మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా పర్యటన లు, ప్రజా దర్బారు ఎక్కడ నిర్వహించేది పూర్తి వివరాలు వాట్సాప్ గ్రూపుల ద్వారా నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు తెలియజేస్తామని, ఒకరోజు ముందుగా మాత్రమే తెలియజేస్తామని తద్వారా ఆ మెసేజ్ ను చూసి అర్జీదారులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు హాజరవుతుంటారని మంత్రి ఆంతరంగికుడు ఒకరు ప్రభాత వార్తకు తెలియజేశారు.

02ATP27_02ATP27.qxd 04-05-2026 PM 10:35 Page 1

పోబ్బర్లపల్లిలో ఘనంగా భసవ జయంతి వేడుకలు

బ్రహ్మాసముద్రం మే 4 ప్రభాతవార్త

చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

మండల పరిది లోని పోబ్బర్ల పల్లి గ్రామము నందు వీరశై వుల ఆధ్వ ర్యంలో బసవజ యంతి వేడుకలను మాజీసర్పంచ్ మమ తగంగాదర్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వ హించారు దేవాలయము నందు స్వామి వారిని పలురకాల పూలతోభక్తి శ్రద్దలతో విశేష పూజలు నిర్వహించి అనంతరం బసవేశ్వరుని చిత్ర పఠాన్ని ట్రాక్టర్ నందు గ్రామములోని వీదు ల గుండా ఊరేగించా రు భక్తులకు తీర్థ ప్రసా దాలు అందచేసి అన్నదానము నిర్వహించారు.

బిజెపి ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు

డి.హిరెహాళ్ మే 4 ప్రభాతవార్త

బిజెపి ఉపాధ్యక్షుడుకి మైనార్టీ కార్యకర్త శుభాకాంక్షలు

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ (ఎన్ డి ఏ) కూటమి మూడు రాష్ట్రాలను కైవసం చేసుకున్న సందర్భంగ బిజెపి మైనార్టీ నాయకుడు ఖాసింపీరా ఏపీ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం బళ్లారి పట్టణంలోని బిజెపి ఉపాధ్యక్షుడు కాపు స్వగృహంలో కలుసుకొని మొక్క అందజేస్తూ శుభాకాంక్షలు చెప్పారు. వెస్ట్ బెంగాల్, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా కాపు కు ఆయన శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి -కంబదూరు సిడిపిఓ భారతి

కంబదూరు ,మే 4 ,ప్రభాతవార్త

కంబదూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 18 సహాయక పోస్టులు ఖాళీగా ఉన్నాయని సిడిపిఓ భారతి సోమవారం ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. నేటి నుంచి ఈ నెల 11 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. అర్హులు కంబదూరు సిడిపిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

సొంత ఊరుపై మమకారం క్రీడాకారులకు ప్రోత్సాహం

వెంకటంపల్లిలో ఘనంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

టోర్నీ విజేతలకు బద్దే నాయక్ చేతుల మీదుగా ట్రోపీలు అందజేత

టోర్నీ మొత్తం ఖర్చును భరించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్


విజేత జట్టుకు ట్రోఫీన్ అందజేస్తున్న బద్దే నాయక్ తదితరులు

కంబదూరు, మే 4, ప్రభాతవార్త

కంబదూరు మండలం పి.వెంకటాంపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఉత్సాహభరితంగా ముగిసింది. ఏప్రిల్ 8న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్

రన్నర్‌గా నిలిచిన జట్టుకు ట్రోపిని అందజేస్తున్న దృశ్యం

చైర్మన్ బద్దేనాయక్ చేతుల మీదుగా ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 45 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితం నేడు జరిగిన ఫైనల్ పోరులో వెంకటంపల్లి, కళ్యాణదుర్గం జట్లు తలపడ్డాయి. మ్యాచ్ ఆద్యంతం హోరాహోరీగా సాగి ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన వెంకటాంపల్లి జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 131 పరుగులు చేసి లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం ఛేదనకు దిగిన కళ్యాణదుర్గం జట్టు వెంకటాంపల్లి బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ధాటికి 14.2 ఓవర్లలో 123 పరుగులకు ఆలౌట్ అయింది.దీంతో 7 పరుగుల తేడాతో వెంకటాంపల్లి జట్టు ఘన విజయం సాధించింది.విజేత వెంకటంపల్లి జట్టుకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ చేతుల మీదుగా ట్రోపీ , 30 వేల నగదును బహుమతులు అందజేశారు.రన్నర్ గా నిలిచిన కళ్యాణదుర్గం జట్టుకు రూ.20వేల నగదు, ట్రోపిని బహుకరించారు.సొంత ఊరుపై మమకారం వెంకటంపల్లి బద్దేనాయక్ స్వగ్రామం కావడంతో యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో టోర్నమెంట్ ఖర్చు మొత్తాన్ని బద్దే నాయక్ విరాళంగా అందజేయడం విశేషం. గ్రామస్తులు బద్దే నాయక్ సేవలను కొనియాడారు. గ్రామంలో పండుగ వాతావరణం మధ్య ముగిసిన ఈ క్రీడా సంబరం ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత ప్రజా ప్రతి నిధులు మల్లికార్జున, రామలింగప్ప, రాజు, శివ, ప్రసాద్ రెడ్డి, తిమ్మానాయక్, ఉపేంద్ర రెడ్డి, లక్ష్మీరెడ్డి, రామన్నలతో పాటు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అబ్దుల్ వాహబ్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

గిరిజన గురుకులాల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మొత్తం ఖాళీలు 725 సీట్లు మే 20 లోపు దరఖాస్తు చేసుకోండి.

కె.మోహన్ రావు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి

కొత్తచెరువు మే 4 ప్రభాతవార్త:

శ్రీసత్యసాయి జిల్లాలోని 5ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో (APTWR Schools) 202627 విద్యా సంవత్సరానికి గానూ 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె. మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.కదిరి (బాలురు బాలికలు), పెనుకొండ, గోరంట్ల, మరియు తనకల్లు గిరిజన గురుకులాల్లో మొత్తం 725 ఖాళీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన ఎస్టీ (ఖీగి) విద్యార్థులు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలి.ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్‌లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి. మే 20 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు మరిన్ని వివరాల కోసం స్థానిక గిరిజన గురుకుల పాఠశాలల కార్యాలయాల్లో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

బిజెపి ఎన్డీఏ కూటమి ఎన్నికల విజయాలపై సంబరాలు

కళ్యాణదుర్గం టీ సర్కిల్‌లో సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

కళ్యాణదుర్గం, మే 4, ప్రభాతవార్త

దేశంలోని ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించడంతో కళ్యాణదుర్గంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబ రాలు నిర్వహించా రు. పట్టణంలోని టీ సర్కిల్ వద్ద బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో ప్రజలు ప్రజాస్వామ్యానికి మద్దతు తెలుపుతూ రాక్షస పాలనకు ముగింపు పలికారన్నా రు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ఎన్డీఏ కూటమి విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రజలు భారతీయ జనతా పార్టీపై మరింత బాధ్యత ఉంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరి దేవరాజ్, సీనియర్ నాయకులు చెక్క సుబ్రహ్మణ్యం, నరసింహమూర్తి యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలబండ్ల ఆంజనేయులు, పాణ్యం రంగనాథ్ శర్మ, ఎస్. జిలాన్ లాయర్, తలారి హనుమంతు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. రామకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తలారి కిష్టప్ప, బండి సుధా, ఎస్సీ మోర్చా నాయకులు రాజేష్, కురుబ రాజేష్, బండి వన్నూరు స్వామి సాయి, మహిళామోర్చా నాయకురాలు కళ్యాణి, చిన్న పూజారి తిమ్మప్పపాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం

- దేశవ్యాప్తంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న బిజెపి పార్టీ - తమిళనాడు కేరళలో గణనీయంగా బిజెపి ఓటు శాతం మెరుగు

సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు

రొద్దం, మే 4 ప్రభాతవార్త

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన ఫలితాలలో వశ్చిమబెంగాల్ అస్సాం పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా మండల కేంద్రమైన రొద్దంలో బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈసందర్భంగా బిజెపి జిల్లాకార్యదర్శి నీరుగంటి వేణుగోపా ల్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మమతా బెనర్జీ అరాచపాలనకు ప్రజలు స్వస్తి పలికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న దేశ అభివృద్ధి సంక్షేమ పథకాలనుచూసి ప్రజలు అఖండమెజారిటీ అందించారని అంతేకా కుండా అస్సాం ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి పై విశ్వాసం ఉంచి మరొకసారి అధికారాన్ని అందించారు కేంద్ర రాష్ట్ర ప్రాంతం పుదుచ్చేరి ప్రాంతంలో కూడా భారతీయ జనతా పార్టీకి డబుల్ ఇంజన్ సర్కార్ చేసినటువంటి అనేక సంక్షేమపథకాలు ప్రజలకు అనుగుణంగా వారి అభివృద్ధికి దోహదపడుతున్న పార్టీని చూసి మరొకసారి బిజెపి పార్టీకి ప్రజలు అధికారాన్ని ఇవ్వడం జరిగింది తమిళనాడు కేరళ రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి గణనీయంగా ఓటు శాతం పెరిగిందని రాబోవు రోజుల్లో బిజెపి చేసినటువంటి పలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని పటిష్టపరిచి బిజెపి జెండా ఎగురవేస్తామని తెలియజేయడు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నారాయణరెడ్డి ఈ పవన్‌కుమార్ మహదేవ తిప్పేసామి మనోహర్ లక్ష్మీనారాయణ గుప్తా మోహన్ లింగమయ్య రాజు ఎన్ రామాంజనేయులు గ్రామ ప్రజలు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రిమి సంహారక విషపు గుళికలు మింగి వ్యక్తి మృతి

బెళుగుప్ప, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మృతి చెందిన కమ్మర ఆంజనేయులు

మండల కేంద్రంలో చెందిన కమ్మర ఆంజనేయులు వయస్సు 42. సంవత్సరాల తండ్రి లేటు సంకప్ప అను వ్యక్తి గతం లో బెంగుళూరు లో టిప్పర్ డ్రైవర్ పనిచేసే క్రమం లో అక్కడ ఒక అమ్మాయి నీ ప్రేమించి పెళ్లి చేసుకోగా ఆ అమ్మాయి అనారోగ్య కారణం తో చనిపోవడంతో అక్కడ నుండి బెళుగుప్ప గ్రామాన్ని వచిగతమూడుసంవత్సరముల. ఆర్టీసీ డ్రైవర్ గా కాంట్రాక్ట్ ఉద్యోగం చేస్తూ ఉండగా ఈ క్రమంలోనే సంవత్సరంలో తనూ నడుపుతున్న బస్సు యాక్సిడెంట్‌కు గురికావడంతో బస్సులో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికులు చనిపోయింది ఈ విషయం లో ఆర్టీసీ డిపో వారు తనను విధులు నుంచి తొలగించారు అప్పటి నుండి ఆంజనేయులు ఇంటిలో ఒంటరిగా ఉండేవాడు అంతేకాక తన ఒంటిరిగా జీవితాన్ని భరించలేక పెళ్ళి చేసుకోవాలనిభావించిన తనుకు ఎవరుపిల్లనివ్వడానికి ముందుకు రానందున తన ఒంటిరి జీవితాన్ని జీర్ణించుకో లేక తనకు జీవనోపాధి పోయిందని ఉద్యోగం లేనందున మనస్తాపానికి గురై జీవితంమీద విరక్తిచెంది చనిపోవాలని ఉద్దేశంతో క్షనికావేశంలో నిన్నటిరాత్రి 3.5.2026.తేది సాయం త్రం 4. గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో శనగ పంట కు వాడే క్రిమి సంహారక విషపు గుళికలు మింగి వ్యక్తి ఆత్మ హత్య చేసుకొని అనంతపురం ప్రభుత్వఆసుపత్రి లో చికిత్స పొందుతూ నిన్నటి దినము రాత్రి 7గంటలకు చనిపోయి నదు ఈ సంఘటన పై మృతి చెందిన అన్న కమ్మర నాగరాజు ఇచ్చిన పిర్యాదు చేశారు పోలీసు వారికేసు నమోదు చేసినారు.

రైల్వే ఉద్యోగులకు మాన్ ఆఫ్ ది మంత్" అవార్డులు

గుంతకల్ రైల్వే మే 04 ప్రభాతవార్త

గుంతకల్ రైల్వే డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ చంద్ర ఎస్ గుప్త , ఏ డి ఆర్ ఎం శివ ప్రసాద్ లు తమ సిబ్బంది అప్రమత్తత, కర్తవ్య నిబద్ధతకు గుర్తింపుగా ఉద్యోగులను మాన్ ఆఫ్ ది మంత్" అవార్డులతో సత్కరించారు. వీరిలో అమరేష్, కీమాన్ భారీ పొగ , బ్రేక్ బైండింగ్‌ను గమనించారు. వీరిలో అలోక్ కుమార్, ట్రైన్ మేనేజర్ సైడింగ్ వద్ద పట్టాలపై పడిపోయిన బియ్యం సంచులను గుర్తించారు. ఎ.వి. రామయ్య, పాయింట్స్‌మన్ వెల్డింగ్ విఫలమవడం వల్ల వేలాడుతున్న హ్యాండ్ బ్రేక్‌ను గుర్తించారు. అనిల్ కె. జాన్, పాయింట్స్‌మన్ బ్రేక్ షూ కరిగిపోవడం వల్ల వాగన్ నుండి చిమ్మిన చిమ్మర్లు (స్పార్క్స్) గమనించారు. వారి తక్షణ సమాచారం మరియు సంబంధిత అధికారులతో సమన్వయం వలన వేగవంతమైన చర్యలు తీసుకోగలిగారు మరియు సంభవించే ప్రమాదాలను నివారించారన్నారు. ఈ కార్యక్రమంలో డివోయం పుణసుందరావు డిఎస్టి విజయకుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయితీ వాణిజ్య సముదాయ గదులకు హోరాహోరీగా వేలం

వేలం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, మే 4 ప్రభాతవార్త

స్థానిక గ్రామ పంచాయతీ వాణిజ్య సముదాయంలోని గదులకు సోమవారం నిర్వహించిన బహిరంగ వేలం హోరాహోరీగా సాగింది. ప్రత్యేక అధికారి, ఎపిడిఒ ఎస్.శ్రీనివాస్ అధ్యక్షతన వేలంపాట ప్రక్రియ కొనసాగింది. పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేలంలో వ్యాపారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం ఐదు గదులకు వేలం నిర్వహించగా మొదటి రెండు చిన్న గదులకు నెలకు 4,200 రూపాయల చొప్పున అద్దె ఖరారైంది. మూడో గదికి 6,400, నాల్గవ గదికి 6,500 వేలు, ఐదవ గదికి అత్యధికంగా నెలకు 7 వేలు అద్దె చెల్లించేందుకు వేలం దారులు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆయుష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- బిసలమానేపల్లిలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం

లేపాక్షి, మే 4 ప్రభాతవార్త

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని బిసల మానేపల్లిలో ఆయుష్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఆయుష్ వైద్యాధికారిణి సాహితి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభించింది. పలువురు గ్రామస్తులు ఈ శిబిరాన్ని ఉపయోగించుకుని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రక్తపోటు, మధుమేహం, చర్మ వ్యాధులు వంటి వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, డాక్టర్ సాహితి సలహాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాహితి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ద్వారా ఆరోగ్య సమస్యలను ఎలా పరిష్కరించుకోవచ్చో వివరించారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకురాలు కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు. యోగా చేయడం ద్వారా ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. ఈ శిబిరానికి వచ్చిన గ్రామస్తులకు యోగా ఆసనాలను నేర్పించి, యోగా ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలిపారు. ఈ వైద్య శిబిరం ద్వారా గ్రామంలోని పేదలకు ఉచిత వైద్యం లభించడంతో పాటు ఆరోగ్య అవగాహన కూడా పెరిగిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

యోగాతోనే మానసిక ప్రశాంతం మండల గ్రంథాలయ అధికారి కేజీ నాగమణి

యోగా చేస్తున్న బాలబాలికలు

కనగానపల్లి మే 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలను మండల గ్రంథాలయ అధికారి కేజీ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలబాలికలకు యోగ ఆసనాలు వేయడం ద్వారా మానసిక ప్రశాంతత ఉల్లాసం లభిస్తుందని అన్నారు. అలాగే కోలాటాల ఆటలు ఆడించడం నేర్పించడం చేశారు. వాటితో పాటు క్యారమ్ ఆడటం, చదరంగం ఆడటం, పుస్తక పఠనం, కథలు చెప్పడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగ సుబ్బారాయుడు, బాల, బాలికలు పాల్గొన్నారు.

మేజర్ గ్రామపంచాయతీ పనితీరును పరిశీలించిన : ఐ ఎస్ ఓ ప్రేమ్ చందు

కనేకల్లు మే 4 ప్రభాత వార్త

రికార్డులను పరిశీలిస్తున్న ఐఎస్ఓ

కనేకల్లు మేజరు గ్రామపంచాయతీ ప్రజలకు ఇస్తున్న సేవలను రికార్డులను పరిశీలించి ఆడిట్ నిర్వహించి పై అధికారులకు నివేదిక పంపించినట్లు ప్రేమ చందు తెలిపారు. సోమవారం కనేకల్ గ్రామపంచాయతీ నందు ఆడిట్ ఐఎస్ఓ ఆడిట్ వారు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామపంచాయతీ నందు క్వాలిటీ సర్వీసెస్ ప్రజలకు మేజర్ గ్రామపంచాయతీ అధికారులు ఇస్తున్న సేవలు ప్రజలకు ఎలా అందుతున్నాయి. అధికారులకు పంపనట్లు తెలిపారు.ఈ రిజిస్టర్స్ అన్ని కరెక్ట్ గా ఉంటే ఇక్కడ క్వాలిటీ సర్వీసెస్ అనేవి ఇవ్వబడుతున్నవి కావున ఈ పంచాయతీకి ఐఎస్ఓ సర్టిఫికెట్ బెటర్ సర్వీస్ క్వాలిటీతో కనుక సర్వీసెస్ ఇస్తూ ఉంటే సర్టిఫికెట్ అనేది ఇష్యూ చేస్తారు, మన అనంతపురం జిల్లాలో మొట్టమొదటి పంచాయతీ కనేకల్ గ్రామపంచాయతీ ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందినట్టుగా అలాగే రాష్ట్ర మొత్తం మీద 13,326 పంచాయతీలు ఉంటే కనేకల్ గ్రామపంచాయతీ 13వ గ్రామపంచాయతీ ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందింది కానీ మన జిల్లాలో వచ్చేటప్పటికి మొట్టమొదటి గ్రామపంచాయతీ ఆడిటర్ సంస్థ తరపునుంచి ప్రేమానంద్ ఆడిటర్ గా వచ్చి ఆడిటర్నే చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఆడిటర్ల బృందం వారు ఎంపీడీవో విజయ్ సింహ రెడ్డి గ్రామపంచాయతీ అధికారి చంద్రమోళి,జూనియర్ అసిస్టెంట్ మారుతి ప్రసాద్, బిల్ కలెక్టర్లు తిరుపాల్, వరదరాజులు, ఇబ్రహీం అలీ, కంప్యూటర్ ఆపరేటర్లు వినోద్, మల్లికార్జున, ఇతర పంచాయతీ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి హెల్పర్ల పోస్టుల భర్తీకై దరఖాస్తుల స్వీకరణ

గుత్తి, మే 4 ప్రభాతవార్త

సిడిపిఓ ఎల్లమ్మ మాట్లాడుతున్న దృశ్యం

స్త్రీశిశు సంక్షేమ శాఖ గుత్తి ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 13 అంగన్‌వాడి హెల్పర్ల పోస్టుల భర్తీకై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపిఓ ఎల్లమ్మ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 11 లోగా తమ దరఖాస్తులు సమర్పించాలని ఆమె సూచించారు. స్థానికంగా ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తిగల వారు పదవ తరగతి ఉత్తీర్ణులై, స్థానికంగా నివాసమంటున్న వారు సంబంధిత సర్టిఫికెట్లతో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు.

4 అంగ్‌వాడీ కార్యకర్తలు, 26 సహాయకుల పోస్టుల భర్తీకు నోటిఫికేషన్

-ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి

-11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులకు గడువు

ఉరవకొండ, మే 4 ప్రభాతవార్త

వివరాలు వెల్లడిస్తున్న ఉరవకొండ సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి

ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు పరిధిలో 4 అంగన్‌వాడీ కార్యకర్తలు, 26 సహాయకుల పోస్టుల భర్తీకు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారని ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి తెలిపారు. సోమవారం సీడీపీవో విలేఖరులకు వివరాలు వెల్లడించారు. కార్యకర్త, సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 01-07-2025వ తేదీకి 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలన్నారు. ఈనెల 4వతేదీ నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులను ఉరవకొండ ఐసీడీఎస్ ప్రాజెక్టుకార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. ప్రాజెక్టులోని కార్యకర్తల పోస్టులు విడపనకల్లు మండలం హావళిగి-3 (ఓసీ-ఈడబ్ల్యూఎస్), పాల్తూరు-1 (ఎస్సీ), బెలుగుప్ప మండలం రమణేపల్లి, నాగసముద్రం-2 పోస్టులను (ఓసీ)కు రిజర్వు చేయడం జరిగిందన్నారు. వీటితోపాటు సహాయకుల పోస్టులు వజ్రకరూరు మండలం పొట్టిపాడు (ఓసీ), రాగులపాడు-3 (ఎస్సీ-3), రాగులపాడు-4 (ఎస్టీ), పందికుంట తండా (ఎస్టీ), ఉరవకొండ మండలం పట్టణంలోని హమాలీ కాలనీ (బీసీ-బీ), రాచెర్ల (ఓసీ), వై.రాంపురం-2 (ఎస్సీ-3), విడపనకల్లు మండలం విడపనకల్లు-5 (ఎస్సీ-2), విడపనకల్లు-10 (ఓసీ), గడేకల్లు-3 (ఓసీ), చీకలగుర్కి (బీసీ-ఏ), ఉండబండ (ఓసీ), హావళిగి (ఎస్సీ-2)కు రిజర్వుచేయడం జరిగిందన్నారు. కూడేరుమండలం గొట్కూరు-2(ఎస్సీ-3), అరవకూరు (ఎస్సీ-3), ఎం.ఎం.హళ్లి ఎస్టీ కాలనీ (ఎస్టీ), చోళసముద్రం (బీసీ-ఈ), నారాయణపురం-2 (ఓసీ-ఈడబ్ల్యూఎస్)కు రిజర్వు చేయడం జరిగిందన్నారు. బెలుగుప్ప మండలంలోని బెలుగుప్ప తండా-2 (ఎస్టీ), ఎలగలవంక (బీసీ-డీ), ఆవులెన్న (బీసీ-డీ), అంకంపల్లి (ఎస్సీ-2), హెచ్.ఆర్.పల్లి (ఎస్టీ), వీరాంజినేయ కొట్టాల (ఓసీ), అరవకూరు-1 (ఓసీ)కు రిజర్వు చేయడం జరిగిందని వివరించారు. పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు ఎవ్వరి మాయమాటలు నమ్మవద్దని, ఈ విషయంలో ఎవ్వరికీ డబ్బులు ఇవ్వవద్దన్నారు. ఎవ్వరైనా పోస్టులు ఇప్పిస్తామని డబ్బులు అడిగితే జిల్లా అవినీతి నిరోధకశాఖకు టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి సూచించారు.

ఉచిత కరెంటు సాయం... చేనేతల్లో వెలుగు నింపుతోంది

- చౌడేశ్వరి కాలనీలో నేత కార్మికుల మధ్య...చంద్రబాబుకు పాలాభిషేకం - నాడు చేనేత సాయం వైసీపీ కార్యకర్తలకు మాత్రమే దక్కింది - చేనేత వర్గ నేతగా హర్షిస్తున్నా...టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మల అంబరీష్ హర్షం

గోరంట్ల, మే 4 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి నిమ్మల అంబరీష్

పాలాభిషేకం కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని చేనేత మరియు మర మగ్గాల కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకునే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత కరెంట్ అమలు చేయడం నేత కార్మికులకు ఓ వరం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మల అంబరీష్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గోరంట్ల మండల కేంద్రంలోని నేత కార్మికులు నివాసముండే చౌడేశ్వరి కాలనీలోని వినాయక గుడి వద్ద నేత కార్మికుల మధ్య నిమ్మల అంబరీష్ సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మల అంబరీష్, మాజీసర్పంచు నిమ్మలచంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్మికులమధ్య చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కూటమి ప్రభుత్వానికి జేజేలు పలికారు. టిడిపి రాష్ట్రకార్యదర్శి నిమ్మలఅంబరీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ ప్రజలకు హామీ ఇచ్చారంటే అది నెరవేర్చి తీరుతారని అందుకు నిదర్శనమే చేనేతలకు ఉచిత కరెంట్ ఇవ్వడమేనని గుర్తు చేశారు. చేనేతల కష్టసుఖాలు నారా లోకేష్‌కు బాగా తెలుసని ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న మంగళగిరిలో అత్యధికంగా చేనేతలు ఉన్నారని ఇదివరకే నారా లోకేష్ దృష్టికి చేనేత సమస్యలు తీసుకెళ్లారని నిమ్మల అంబరీష్ గుర్తు చేశారు. అనంతరం నిమ్మల చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేనేతలకు మంజూరు చేసిన 24 వేల ఆర్థిక సాయం వాళ్ల సొంత పార్టీ కార్యకర్తలకు దక్కిందని నిజమైన కార్మికులకు దక్కలేదని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత కరెంటు పార్టీలకతీతంగా ఈరోజు అర్హులందరికి దక్కుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేత కార్మికులు కట్టా నారాయణ, గిద్దలూరు రామ్మోహన, ఆగిశం నాగరాజు, సుబ్రహ్మణ్యం, పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ రామచంద్ర, బండా నాగార్జున, శ్రవణ్‌కుమార్, మల్లికార్జున, గుంటిపల్లి చంద్ర, కట్టా రమేష్, కర్ణ సోము, నవీన్, చలపతి, వానవోలు రాజు, సైకిల్ షాప్ అమానుల్లా, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు

పెనుకొండ మే 4 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయిజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు పెనుకొండ తెలుగుదేశం పార్టీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం అనంతపురం నుండి మడకశిర కు వెళ్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు పెనుకొండ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని పుష్ప గుచ్ఛములు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు,శాపురం రాము, ప్రభంజనస్వామి,సోము, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు.

03ATP04_03ATP04.qxd 04-05-2026 PM 11:44 Page 1

అర్హులందరికీ పూర్తిస్థాయిలో పదోన్నతులు రావాలి

అనంతపురం న్యూటౌన్, మే 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ అహ్మద్ బాబుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులందరికీ పూర్తిస్థాయిలో పదోన్నతులు కల్పించాలని ఆదేశించారు.

న్యాయ వివాదాల పరిష్కారం 10/1999 గ్రూప్2 నోటిఫికేషన్ సీనియారిటీకి సంబంధించి కోర్టులో ఉన్న కేసుల వల్ల తలెత్తిన అడ్డంకులను వెంటనే తొలగించాలని, ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో, సమస్యను పరిష్కరించాలని సూచించారు. సీనియారిటీ వివాదాల కారణంగా కింది స్థాయి ఉద్యోగులకు పదోన్నతుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను వెంటనే నివారించాలని, వారికి ఎటువంటి అన్యా యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. మంత్రి చొరవ వల్ల పెద్ద సంఖ్యలో వందలాది మంది కింది స్థాయి ఉద్యోగులకు ప్రమోషన్ల మార్గం సుగమం కానుంది. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్న ఆర్థిక, వాణిజ్య పన్నుల ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి, సహకరిస్తున్న ఫైనాన్స్‌కి మా సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ అమరావతి కొప్పోలు సుధాకర్ రావులు ప్రకటించారు. ఈ నిర్ణయంతో జూనియర్ అసిస్టెంట్ నుండి అడిషనల్ కమిషనర్ స్థాయి వరకు మొత్తం పదోన్నతులు పూర్తికానున్నాయి. ఈ నిర్ణయం వలన ఉద్యోగులు మరింత ఉత్సాహంగా పనిచేయడానికి దోహదపడు తుంది. పనితీరు ఆధారిత బదిలీలు, పదోన్నతులకు మా సంఘం సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

బలవంతపు కెజిబివి టీచర్ల బదిలీలను బహిష్కరిస్తున్నాం
- ఎస్‌టియు నాయకులు

ధర్నా నిర్వహిస్తున్న ఎస్‌టియు నాయకులు

అనంతపురం న్యూటౌన్, మే 4 ప్రభాతవార్త

ప్రభుత్వ అధికారిక ఉత్తర్వులు, మార్గదర్శకాలు లేకుండా కేజీబీవీ ఉద్యోగులకు బదిలీలు నిర్వహించడాన్ని వ్యతిరేకి స్తున్నామని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామంజులు యాదవ్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు తెలిపారు. సోమవారం స్థానిక సైన్స్ సెంటర్‌లో నిబంధనలకు విరుద్ధంగా కేజీబీ ఉద్యోగులకు నిర్వహిస్తున్న బదిలీ కౌన్సిలింగ్‌ను అడ్డుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా సరైన మార్గదర్శకాలు లేకుండా కేజీబీవీ ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించడం ఏమిటని డీఈవో సురేష్ బాబు, ఏపీసి శైలజను ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలు, 8 సంవత్సరాలు పూర్తి అయిన ప్రిన్సిపల్, సీఆర్టీలు లాంగ్ స్టాండింగ్ పేరుతో మీరు తప్పనిసరిగా బదిలీ కావాల్సిందే అని హుకుం జారీ చేస్తూ వారితో బలవం తంగా సంతకాలు చేయించుకున్నారని ఇది సరైన పద్ధతి కాదని ధ్వజమెత్తారు. తక్షణం ప్రభుత్వం పరిశీలించి, పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్య మాన్ని తీవ్రతరం చేసి బదిలీలను బహిష్కరిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ ఫణి భూషణ్, మహేశ్వర్ రెడ్డి, గంగాధర్, ఏఐఎస్ఎఫ్, ఏఐటియుసి నాయకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ సాయి విద్యానికేతన్ 2025-26 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం

విద్యార్థిని అభినందిస్తున్న డిఈఓ తదితరులు

అనంతపురం న్యూటౌన్, మే 4 ప్రభాతవార్త

స్థానిక అశోక్ నగర్‌లోని శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియంహై స్కూల్ విద్యార్థిని మోకిరెడ్డి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 592/600 మార్కులు సాధించి జిల్లాలోనే శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలను అగ్రస్థానంలో నిలిచినట్లు కరసా ండెంట్ తెలిపారు. అంతే కాకుండా 500 మార్కులు పైన వచ్చినటువంటి శ్రేష్ట 584/600, పి.మోక్ష తశ్రీ571/600, జె.మునీంద్ర 569/600, జె.అశ్వినిక 561/600, హాసిని560/600, జి.షణ్ముఖ ప్రియా560/ 600, కె.సౌమ్య 555/600, జి.విష్ణు 545/600, ఏ.మహీధర్ రెడ్డి 542, పి.భార్గవ రెడ్డి 537/600, బి.మనస్వి రాయల్ 530/600 వీరందరినీ డీఈవో ప్రసాద్ బాబు పాఠశాల యాజమాన్యమైనటువంటి కరస్పాండెంట్ పుల్లారెడ్డి, ప్రిన్సిపాల్ రఘునాథ్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, పుట్లూరు కేశవరెడ్డి ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛముతో సాయి విద్యానికేతన్ పాఠశాల కు వన్నెతెచ్చినటువంటి విద్యార్థులు అందరిని అభినందించారు.

పలు విషయాలపై పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు ఎస్‌జిటిఎఫ్ ప్రాతినిధ్యం

డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌జిటిఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, మే 4 ప్రభాతవార్త

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఏ.తమీమ్ అన్సారిని సెకండరి గ్రేడ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్.జి.టి.యఫ్) రాష్ట్ర కమిటీ తరుపున పలువురు నాయకులు కలిసి సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు. పిఎస్ హెచ్‌ఎం పోస్టులు ఎస్‌జిటిలకు ప్రమోషన్ ద్వారానే మాత్రమే నింపాలి, స్కూల్ అసిస్టెంట్లను వెనక పంపి ఆ ఖాళీలలో ఎస్జీటీలతో నింపాలి. ఎస్‌జిటిలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి, ఆప్షన్ హాలిడేస్ వ్యక్తిగతంగా కాకుండా పాఠ శాల మొత్తానికి ఇవ్వాలని ప్రాతినిధ్యం చేసినట్లు నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొక్కర గడ్డ సత్యం, కనకాల చంద్ర రావు గారు, జిల్లా బాధ్యులు కగ్గా సురేష్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను అరికడుతూ పత్రికా స్వేచ్ఛను కాపాడండి
- అనంతపురంలో జర్నలిస్టుపై దాడి చేయటం హేయం
- దాడికి పాల్పడ్డ శ్రీ గీతం కరస్పాండెంట్ ఆమె అనుచరులను వెంటనే అరెస్టు చేయాలి - తహాశీల్దార్, ఎస్ఐలకు వినతీపత్రాలను అందజేసిన వర్కింగ్ జర్నలిస్టులు

తహాశీల్దార్, ఎస్ఐలకు వినతీపత్రాలను అందజేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు.

పామిడి, మే 04 ప్రభాతవార్త

జర్నలిస్టులపై దాడులు దౌర్జన్యాలను అరికడుతూ పత్రికా సేచ్ఛను ప్రజాస్వామ్యా న్ని కాపాడాలని పామిడి వర్కి ంగ్ జర్నలిస్టులు డిమాండ్ చేశా రు. అనంతపురంలో జర్నలిస్టు లక్ష్మి నారాయణపై దాడికి పాల్పడ్డ శ్రీ గీతం జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆమె అనుచరులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు తహాశీలా ్దర్ షర్మిల, ఎస్ఐలు రవిప్రసాద్, రాఘవేంద్రప్పలకు వినతీపత్రాలను అందజేశారు. పత్రికా రంగం లేకుంటే ఎలాంటి వ్యవస్థ మనుగడ సాధించలే దన్నది జగమెరి గిన సత్యం అన్నారు. జర్నలిస్టు లక్ష్మినా రాయనపై శ్రీ గీతం జూని యర్ కళాశాల కరస్పాండెంట్ మనిషా నాయర్ ఆమె అనుచరులు దాడి చేయటం హేయమైన చర్య అని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చలాంటిదటి అభివర్ణించారు. పత్రికా రంగం ఫోర్త్‌ఎస్టేట్‌గా పిలువబడుతుందని ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధులుగా జర్నలిస్టులు విధులు నిర్వ హిస్తూ ప్రజల సమస్యలను అధికారుల ద్వార ప్రభుత్వానికి వివరించటం, జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేస్తూ కథనాలతో సమాజానికి తెలియజేస్తు ంటారని తెలియజేస్తూ జర్నలిస్టుల కథనాలతో విభేదించే ఎవ్వరైనా భారత రాజ్యాంగాన్ని అనుసరించి చట్టపరంగా ఎదుర్కోవాలే కానీ ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించేలా జర్నలిస్టులపై బౌతిక దాడులకు పాల్పడుతు ండటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే చట్టాలను పటిష్టంగా అమలు చేస్తూ దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షిస్తామని అత్యున్నత న్యాయస్థానం సుప్రిం కోర్టు ప్రభుత్వాలు ప్రకటిస్తున్న క్రమంలో ఇప్పటికైనా జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం స్పందించి జర్నలిస్టు లక్ష్మినారా యణపై దాడికి పాల్పడ్డ శ్రీ గీతం జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆమె అనుచరులను అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తూనే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ధశలవారిగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు గద్దల మల్లికార్జున, రౌతుల నాగరాజు, భీమాచౌదరీ, కత్రిమల సుబ్బు, రాచపల్లి శ్రీనివాసులు, పుంజా మురళీకృష్ణ, పుంజా కృష్ణారావు, శివప్రసాద్, రమణారెడ్డి, కాళాపురం నాగరాజు, వాల్మీకి గోపాల్, కిరణ్, అబ్రహాం, నవీన్, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథాలతో గ్రామాల్లో విప్లవాత్మక మార్పులు
- దేవరపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ మునీంద్ర

పామిడి, మే 04 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛరథం గ్రామాల్లో విప్లవాత్మక మార్పును తీసుకొస్తుందని దేవరపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ మునీంద్ర పేర్కొన్నారు. ప్రజల నుండి వ్యర్థాలను సేకరించి నిత్యవసర వస్తువులను అందించే స్వచ్ఛరథం సోమవారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ తేజోష్ణ ఆదేశాల మేరకు దేవరపల్లికి చేరుకుంది. గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా మార్చటం పరిశుభ్రతను పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛరథం ఇంటింటికి వచ్చి ప్రజల ద్వార ప్లాస్టిక్ పొడి వ్యర్థాలను సేకరించి నిత్యవసర సరుకులను అందించటం జరుగుతుందని తద్వార గ్రామీణ పారిశుద్ధ్యం మెరుగుపడటమే కాకుండా ప్రజలకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రజలంతా స్వచ్ఛరథంకు వ్యర్థాలివ్వండి నిత్యవసర సరుకులను పొందండని పిలుపునిచ్చారు.

క్రీడా కార్చులకు క్రీడా సామాగ్రి పంపిణీ

అనంతపురం సిటీ, మే 4 ప్రభాతవార్త

శాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిభిరాలకు సోమవారం క్రీడా సామాగ్రిని అందజేశ్వారు. నగరంలోని ఇండోర్ స్టేడియంలో శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ చేతులు మీదుగా క్రీడా సామాగ్రిని శిక్షకులకు అందించారు. క్రీడా ప్రాదికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 65 కేంద్రాలలో సమ్మర్‌క్యాంపులనునిర్వహిస్తున్నారు.ఆయాకేంద్రాలలో శిక్షణకు అవసరమైన సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో డిఎస్‌డిఓ మంజుళ, యూత్ సర్వీసెస్ సూపర్ వైజర్ అన్వర్ బాషాతోపాటు పలువురు శిక్షకులు , సిబ్బంది పాల్గొన్నారు.

కాలువలు రీ సర్వే జరిపి హద్దులు నిర్ణయించండి
- బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి

శింగనమల, మే 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల ఆయకట్టు కింద ఉన్న కాలువలకు రీ సర్వే నిర్వహించి స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయాలని బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి, శింగనమల తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల పెరుగుతున్న భూ ఆక్రమణల వల్ల కాలవల అసలుస్వరూపం దెబ్బతింటుందని, దీని ప్రభావం సాగునీటి సరఫరాపై పడుతుందున్నారు. రైతులు నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున కాలువలపై సమగ్ర రీ సర్వేచేపట్టి ప్రభుత్వ రికార్డుల ప్రకారం హద్దులను ఖరారు చేసి ఆక్రమణలను వెంటనే తొలగించాలని కోరారు.

బిజెపి నేతల సంబరాలు

సంబరాలలో బిజెపి నేతలు

అనంతపునరం సిటీ, మే 4 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా జరిగిన పలు రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాల్లో గెలుపొందడం పట్ల ఆ పార్టీ నేతలు సంబరాలు నిర్వహించారు. నగరంలోని టవర్‌క్లాక్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్లరాజేష్,రాష్ట్రసెల్స్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి, రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసులు, మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లాప్రధానకార్యదర్శి అశోక్‌రెడ్డిలతోపాటు పలువురు నేతలు పాల్గొని బాణా సంచాలు పేల్చి మిఠాయిలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో 3 రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిందన్నారు. దేశ మంతా నరేంద్రమోదీ నాయకత్వాన్ని కోరుకుంటోంది అనడానికి మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

.రైతులకు రెండు ట్రాక్టర్ల గడ్డిని అందజేసిన బొమ్మన శ్రీరామిరెడ్డి

శింగనమల, మే 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని పోతురాజు కాలువ గ్రామంలో ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 20 ఎకరాల్లో పండిన వరి గడ్డి కాలిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులు చింత కాయలనాగన్న, నాగరాజులకు సోమవారం వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర రైతు విభాగం జనరల్ సెక్రెటరీ బొమ్మన శ్రీరామిరెడ్డి ఒక్కో రైతుకు ఒక ట్రాక్టర్ వరి గడ్డి చొప్పున ఇద్దరు రైతులకు 24వేల రూపాయలతో రెండు ట్రాక్టర్ల గడ్డిని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బొమ్మన శ్రీరామిరెడ్డి రైతును ఆదుకోవడానికి వచ్చిన బొమ్మన శ్రీరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ విజయోత్సవాలు..మిఠాయిలు పంచుకున్న బీజేపీ కార్యకర్తలు.

.గార్లదిన్నె, మే 04,ప్రభాతవార్త:

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ విజయాన్ని పురస్కరించుకుని గార్లదిన్నె మండల అధ్యక్షుడు చాణిక్య ఆధ్వర్యంలో కల్లూరు గ్రామంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు యశ్వంత్, అజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, కార్యదర్శులు జయప్రకాశ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేడు అభినందన సభ

కదిరి, మే 4 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు సిమ్స్ వైద్యశాల ఆధ్వర్యంలో నేడు(మంగళవారం) ప్రతిభా సన్మాన పురస్కార అభినందన సభ నిర్వహిస్తున్నట్లు ఎండి డా.నిసార్‌యాసిన్‌ఖాన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోకవర్గంలోని ఆరు మండలాల్లో మండలానికి ముగ్గురు చొప్పున మొదటి, ద్వితీయ, తృతీయ ప్రతిభా పుర'స్కారాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జాతీయ కవి సమ్మేళనం

కవులను సన్మానించిన దృశ్యం

అనంతపురం కల్చరల్, మే 4 ప్రభాతవార్త

శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల గ్రామంలోని శిరిడి సాయి కళ్యాణమండపంలో సోమ వారం జాతీయ కవి సమ్మే ళనం నిర్వహించారు. అనంతపురానికి చెందిన కవులు తమ కవితా గానంతో ఆహుతులను అలరించా అనేకసామాజిక ఇతివృత్తాలతో కూడిన కవితలు నిర్వాహకులను ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కవి సమ్మేళనం అనంతరం కవులు తరిమెల అమర్నాథ్ రెడ్డి, గుంటి మురళీ భరద్వాజ్, చంద్రశేఖర శాస్త్రి, గుడిపాటి సూర్యనారాయణ, డాక్టర్ నానీల నాగేంద్ర, మిద్దె మురళి కృష్ణ, డాక్టర్ జూటూరు షరీఫ్, మధుర శ్రీ తదితర కవులను నిర్వాహకులు డాక్టర్ వీడి రాజగోపాల్, డి రామకృష్ణ, శాలువా మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.

కార్యకర్త కుటుంబానికి అండగా వైఎస్ఆర్‌సిపి నేతలు

హరికుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

శింగనమల, మే 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్త హరి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ పరిశీలకుడు కంచి రెడ్డి భాస్కర్‌రెడ్డి, కంచిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కంచి రెడ్డి కరుణాకర్‌రెడ్డి సోమవారం స్వయంగా హరి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25వేలు ఆర్థిక సాయం అందించారు. ఇదే సందర్భంగా సి.బండమీదపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు శెట్టిపల్లి బ్రదర్స్ రామ కృష్ణ రెడ్డి, నారాయణరెడ్డి, నరసింహరెడ్డిలు కలిసి రూ. 40వేలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం గా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్యకర్తలకు కష్ట సమయంలో అండగా వైఎస్ఆర్‌సిపి నిలుస్తుందని, ప్రతి కార్యకర్త కుటుంబానికి ఎల్లప్పుడు తోడుగా ఉంటామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయ కర్త ఎం.వీరాం జినేయులు, సీనియర్ నాయకులు ఆలూరు బాలిరెడ్డి, ఎల్లూరు గోవర్ధన్‌రెడ్డి, ఎల్లూరు కిట్టురెడ్డి, రామిరెడ్డి, జలాలపురం శ్రీకాంత్‌రెడ్డి, సోదనపల్లి గురుమూర్తిరెడ్డి, బండమీదపల్లి ఆదినారాయణరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, వడ్డే అంజినప్ప, మాజీ సర్పంచులు శెట్టిపల్లి నారాయణరెడ్డి, చిన్న వెంకటప్ప, మన్నెపాకుల వెంకటప్ప, చింతకాయల నాగన్న, మునెప్ప, మహేంద్ర, ఎం.బాలు, బి.బాలు, గొల్లరాము, వడ్డే వీరు, వడ్డే జయరామ్, గొల్లనంద, గోపి, తిరుపాల్, అట్టె లింగమయ్య, వడ్డే సంజీవరాయుడు, అక్కులప్ప, రాజు, రవి, రామాంజినేయులు, నరసింహా, మంజు తదితరులు పాల్గొన్నారు.

.రైతు కుటుంబానికి చేయూతనిచ్చిన వైఎస్ఆర్‌సిపి నేతలు

గడ్డి వాముకాలిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

ఆర్థిక సాయం అందిస్తున్న కంచిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచి రెడ్డి కరుణాకర్‌రెడ్డి

శింగనమల, మే 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని పోతురాజు కాలువ గ్రామంలో ఇటీవల గుర్తు తెలియనివ్యక్తులు నిప్పు పెట్టడంతో గ్రామానికి చెందిన చింతకాయల నాగన్న, రైతు నాగరాజు సుమారు 20 ఎకరాల వ్యవసాయ భూమిలో పండిన వరిగడ్డి కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. సమాచారం అందుకున్న వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ పరిశీలకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తరిమెల కంచి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కంచి రెడ్డి కరుణాకర్‌రెడ్డి సోమవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత రైతులను పరామర్శించి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కంచి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు రూ.20వేలు నగదు సాయం తోపాటు ఒక ట్రాక్టర్ గడ్డిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ మాజీ సమన్వయ కర్త వీరాంజినేయులు, మాజీ సర్పంచులు శెట్టి పల్లి నారాయణరెడ్డి, చిన్న వెంకటప్ప, మన్యపాకుల వెంకటప్ప, రామసుబ్బయ్య, జలాలపురం శ్రీకాంత్‌రెడ్డి, శెట్టిపల్లి నరసింహారెడ్డి, ఆలూరు బాలిరెడ్డి, ఎ.గోవర్ధన్‌రెడ్డి, ఎ.కిట్టురెడ్డి, రామురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌సి కమిటీ నియమించి, ఐఆర్ 30 శాతం ప్రకటించాలి
- ఆప్టా నేతలు

మాట్లాడుతున్న ఆప్టా నేతలు

అనంతపురం న్యూటౌన్, మే 4 ప్రభాతవార్త

అనంతపురం ఉపాధ్యాయ భవన్ యందు ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్(ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన కొత్తలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగుల వలనే అధికారంలో రావడం జరిగింది, వారికి అన్ని విధాలుగా మంచి చేస్తాం అని చెప్పారు, కానీ పిఆర్‌సి కమిటీ గడువు తీరి పోయి ముప్పై మూడు నెలల కాలం అయిపోయినా దాని ఊసు కూడా ఎత్తటం లేదన్నారు. అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట రత్నం మాట్లాడుతూ.. డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఆర్థిక కార్యదర్శి బి ఏ శంకరమూర్తి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చల్లా శివానంద, జిల్లా నాయకులు వలి, నారాయణ శ్రీనివాసులు, అనంతపురం జిల్లాలోని వివిధ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కర్నూలు జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ ఆప్టా అధ్యక్షులు లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

సైన్స్ సెంటర్ వద్ద కేజీబీవీ బలవంతపు బదిలీలపై ఫోరం జేపసి ఆధ్వర్యంలో భారీ ధర్నా

నిరసన వ్యక్తం చేస్తున్న కెజిబివి, ఫోరం జెపసి నేతలు

అనంతపురం న్యూటౌన్, మే 4 ప్రభాతవార్త

సైన్స్ సెంటర్‌లో సోమవారం సమగ్ర శిక్ష జేఏసీ ఆధ్వర్యంలో కేజీబీవీ టీచింగ్ సిబ్బంది భారీగా ధర్నా నిర్వహిం చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న కేజీబీవీ ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్ తీవ్ర వివాదాస్పదమైంది. డీఈఓ, ఏపీసీ అధికారులపై సమగ్ర శిక్ష కేజీబీవీ ఫోరం జేఏసీ నాయకులు, ఉద్యోగులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయకుండా కేవలం వాట్సాప్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పడం పూర్తిగా అన్యాయమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్యమ్మ, ఉమాదేవి, దుర్గా, అరుణ, వేణి తదితర ఉద్యోగులు, కేజీబీవీ ప్రిన్సిపల్స్, సిఆర్‌టి, పిజిటి, పిఇటి సిబ్బంది పాల్గొన్నారు. నాయకులు రామాంజ నేయులు, సూర్యుడు, రాజశేఖర్, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. చిరంజీవి, జిల్లా కార్యదర్శి సి. రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శులు మంజు, చందు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు తేజు, రియాజ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

యోగాసన సమ్మర్ క్యాంపు

క్యాంపుకు హాజరైన విద్యార్థులు తదితరులు

అనంతపురం, మే 4 ప్రభాతవార్త బ్యూరో

నగరంలో స్థానిక రెవెన్యూ కాలనీలో ఉన్న వివేకానంద భవన్‌లో 2026వ సంవత్సరం యోగాసన సమ్మర్ క్యాంప్ అనంతపురం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిని మంజులచే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ రెడ్డి, ఎం.దివాకర్ పరమేశ్వర్ రెడ్డి, గుర్రాజారావు, తారక్ వదలకు సభ్యులందరూ పాల్గొనడం జరిగినది . నగరంలో నాలుగు చోట్ల రేపటినుండి జూన్ 14వ తేదీ వరకు 50 రోజులపాటు యోగాసనా భారత్ సిలబస్ అనుసరించి పది సంవత్సరముల నుండి 18 సంవత్సరముల విద్యార్థిని విద్యార్థులకు యోగ సమ్మర్ క్యాంప్ నిర్వహించుచున్నామన్నారు. సోమనాథ్‌నగర్, రాంనగర్, సంగమేశ్వర నగర్, రామచంద్ర నగర్ ఈ నాలుగు ప్రాంతంలో ఉదయం ఒక గంట సేపు యోగాసన శిక్షణ శిభిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు అక్కడికి వెళ్లి సంప్రదించి యోగాలో చేరవచ్చును మరిన్ని వివరములకు 9963028694 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ మంజులని యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు ఎం.రాజశేఖర్ రెడ్డి సన్మానించారు.

MADAKASIRA NAGARA PANCHAYAT

ULB Name : Madakasira
Address : Commissioner, Madakasira Nagara Panchayat
Telephone No : 9515108814
Email id : mdksnagarapanchayat@gmail.com

E- Tender	1.Roads, Drains - 5 No	1.15th FC: 29.61 Lakhs
	2. Water Supply - 3 No	2. General Fund : 18.7 Lakhs
	3. Toilet -1 No.	
Tender Notification No	165/2024/E1,Dated:04.05.2026	
E-Tender Download Start, Date and Time	06.05.2026, 10.30 AM	
Bid Submission end, Date and Time	22.05.2026, 05.30 PM	
E-Tender Website	https://www.apeprocurement.gov.in	
E-Mail ID for Clarifications/ Communication	mdksnagarapanchayat@gmail.com	

The details of Name of the work, Tender Document, Eligibility Criteria, Bid submission & price Bid opening date and E.M.D. details etc., may be seen on e-procurement place available @ www.apeprocurement.gov.in

sd/- Commissioner, Madakasira Nagara Panchayat

తాగునీటి పథకాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ తదితరులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్

ఉరవకొండ, మే 4 ప్రభాతవార్త

వేసవి నేపథ్యంలో జిల్లాలో తాగునీటి పథకాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. సోమవారం ఆయన ఉరవకొండ మండల పరిధిలోని తన స్వగ్రామం పెద్ద కౌకుంట్లలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం జిల్లాలో సత్యసాయి వాటర్ బోర్డు, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంకు సంబంధించిన బిల్లులు, కార్మికుల సమస్యలు, జీత భత్యాలు, ఆర్‌డబ్ల్యూ ఎస్‌లోని సీపీడబ్ల్యూ పథకాల గురించి అడిగి తెలుసుకొని బిల్లులు, జీతభత్యాల చెల్లింపులు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపుచేసి తాగు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా తాగు నీటి సరఫరాలో ఎక్క డైనా సమస్య వచ్చినా యుద్ధప్రాతిపదికన పరిష్కరి ంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ప య్యావుల కేశవ్ ఈ సంద ర్భంగా అధికా రులను ఆదేశించారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

కమనీయం లక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవం

- కన్నుల పండువగా జరిగిన గరుడ వాహనోత్సవం - శ్రీదేవి, భూదేవి సమేతుడై ఊరేగిన నృసింహస్వామి - వేలాదిగా తరలివచ్చిన భక్తజనులు, కిటకిటలాడిన ఆలయం

గరుడ వాహనంపై దేవేరులతో కొలువుదీరిన నృసింహస్వామి

వైభవంగా జరుగుతున్న గరుడ వాహనోత్సవం

ప్రత్యేకాలంకరణలో లక్ష్మినరసింహస్వామి మూలవిరాట్

కన్నుల పండువగా జరుగుతున్న లక్ష్మినరసింహుని కళ్యాణోత్సవం

కళ్యాణోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు

ఉరవకొండ, మే 4 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెల సిన లక్ష్మినరసింహస్వామివారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా స్వస్తిశ్రీ పరాభ వనామ సంవత్సరం వైశాఖ బహుళ తదియ సోమవారం రాత్రి శ్రీవారి కళ్యాణోత్స వం, గరుడ వాహనోత్స వాలు అత్యంత వైభవంగా నేత్ర పర్వంగా జరిగాయి. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేత నృసింహ స్వామి ఉత్స వమూర్తులను ప్రధాన ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ కొండ కిందకు తీసుకు వచ్చి గరుడ వాహనంపై కొలువుదీర్చి ప్రధాన ఆలయం చుట్టూ ఉత్స వాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధానాలయం ఆవరణంలోని శోభాయమానంగా తీర్చిదిద్దిన కళ్యాణకట్ట వద్దకు శ్రీదేవి, భూదేవి, నృసింహ స్వామి ఉత్స వమూర్తులను తీసుకొచ్చి కొలువుదీర్చి వేలాదిగా తరలివచ్చిన భక్తజనం మధ్య సాంప్రదాయ బద్ధంగా ఆలయ అర్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛ రణల మధ్య మం గళ వాయిద్యాల నడుమ శ్రీవారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వ హించారు. బ్రహ్మో త్స వాల్లో ఎంతో ప్రాధాన్యతగల గరుడ వాహ నోత్స వం, స్వామివారి కళ్యాణ మహోత్స వాన్ని కనులారా వీక్షించి తరించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండే కాకుండా జిల్లా నలుమూలలు, కర్నాటక ప్రాంతం నుండి కూడా పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయం కిటికిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీ, గుండుస్వామి, ఆలయ సిబ్బంది, ఉత్స వ ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా ప్రభుత్వం

-ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
-పెద్ద కౌకుంట్లలో 101 మంది లబ్దిదారులకు రూ.36.16 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఉరవకొండ, మే 4 ప్రభాతవార్త

ఆపదలో ఉన్న పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ంరాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ మండల పరిధిలోని తన స్వగ్రామం పెద్ద కౌకుంట్లలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 101 మంది లబ్దిదారులకు 36,16,476 రూపాయలు విలువచేసే ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) సాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ వైద్య చికిత్స లు, అత్యవసర అవసరాల సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైన వారికి ముఖ్యమం త్రి సహాయనిధి ద్వారా సహాయం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలు లబ్దిపొందాయని భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భం గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు, ఆర్థిక మంత్రి పయ్యా వుల కేశవ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలి యజేశారు. ఉరవకొండ రూరల్ మండలానికి చెందిన 30 మం ది, పట్టణానికి చెందిన 12 మం ది, కూడేరు మండ లంకు చెం దిన 12 మంది, వజ్రకరూరు మండలంకు చెందిన 25 మంది, విడపనకల్లు మండల ంకు చెందిన 12 మంది, బెలు గుప్ప మండలంకు చెందిన 10 మంది సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న వారిలో ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్దిదారులతో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఎవరబ్బ సొమ్మని.. రైతుల పాసుపుస్తకాలపై జగన్ ఫోటో వేసుకున్నాడు

- జగన్ తీరుపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

చెన్నేకొత్తపల్లి, మే 04 ప్రభాతవార్త

ఎవరబ్బ సొమ్మని రైతుల పట్టదారు పాసుపుస్తకాలపై జగన్ రెడ్డి ఫోటో వేసుకున్నాడని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. మండలం పరిధిలోని చెన్నేకొత్తపల్లి పంచాయతీలో 1106, వెల్దుర్తి పంచాయ తీలో 394, బ్రాహ్మణ పల్లి పంచాయతీలో 82 మందికి రైతులకు పట్టాదా రు పాసుపుస్తకాలు రాగా, సోమవారం చెన్నేకొత్తపల్లి పంచాయతీకి చెందిన రైతులకు పాసుపుస్తకాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ..

గత ఐదేళ్లలో తమ భూముల విషయ ంలో రైతులు పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావన్నారు. రాత్రికి రాత్రే రికార్డులు మార్చేసి.. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. జగన్ రెడ్డి అదేదో తన సొత్తు అయినట్టు రైతులకు రీసర్వే పేరుతో తన ఫోటోలు వేయించి పాసుపుస్తకాలు అందజే శారన్నారు. అందుకే ఆ పార్టీని 11సీట్లకు పరిమితం చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు రాజ ముద్రతో కూడిన పాసు పుస్తకాలను అందజేసు _న్నారన్నారు. ఇంకా భూ సమస్య లు ఏవైనా ఉంటే అధికారులు పరిష్కరిస్తారని.. దీనిని రైతులు సద్విని యోగం చేసుకోవాల న్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలోనే భూ సమస్యల పై ఫిర్యాదులు ఎక్కు వగా ఉన్నాయని.. ఇక్కడ సర్వేయర్ మొదలుకుని తహసీల్దార్ వరకు రైతుల సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. పదేపదే చెప్పించుకోవద్దని సూచిం చారు. గ్రామాల్లో అన్నదమ్ముల మధ్య భూ సమస్యలు, రస్తా విషయాలు గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని.. అనవసరంగా కోర్టులకు వెళ్లి సమయాన్ని డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

పాస్‌బుక్కులను అందించిన లబ్దిదారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రభుత్వ పాఠశాలల్లో చదివి టాపర్లుగా నిలిచినందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు

టాపర్లుగా నిలిచిన విద్యార్థులు మిగిలిన వారికి స్ఫూర్తిగా నిలవాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ మే 04 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం 10వ తరగతి పరీక్షల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్టల్స్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి సన్మాన కార్యక్రమం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్టల్స్ లలో చదివి జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచినం దుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఎప్పుడూ అవకాశం రాలేదని, కానీ మీరు సాధించిన విజయం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. జిల్లాలో సుమారు 50 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ సంస్థల్లో చదువుతుంటే, మిగిలిన వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. సాధారణంగా ప్రైవేట్ స్కూల్ టాపర్ల గురించే చర్చ జరుగుతుందని, కానీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో దాదాపు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రైవేట్ వాటి కంటే ఇవి ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కొన్ని స్కూళ్లలో ఇంకా వసతులు మెరుగుపరచాల్సి ఉన్నప్పటికీ, టీచర్ల కృషి మ రియు విద్యా ర్థుల పట్టుదల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. కేవలం ఇంజ నీరింగ్, డాక్టర్, ఐఏఎస్ చదువులే కాకుండా.. కవిత్వం, హ్యూమానిటీస్, టెక్నికల్ కోర్సు లు వంటి మీకు నచ్చిన రంగాల్లో రాణించాలని విద్యార్థులను ప్రోత్స హించారు. విద్యార్థులు ఎవరు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇందుకు కృషి చేయాలని, పిల్లలందరూ కూడా అందరి పిల్లలకు తెలిపాలన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ అందించి శాలువా కప్పి సన్మానించారు. విద్యార్థులకు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఈఓ ప్రసాద్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో మరియు అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల కు మెమొంటోలు అందజేస్తున్న కలెక్టర్

మహిళలకు కుట్టుమిషన్లు, యానిమేటర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

సైకిళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే

అందజేసినసెల్‌ఫోన్లను చూపుతున్న లబ్దిదారులు

చెన్నేకొత్తపల్లి, మే 04 ప్రభాతవార్త

మహిళల ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వ సహకారంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావడం అభినందనీయమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఇన్ఫిన్స్ సంస్థ సహకారంతో, వెలుగు శాఖ వారి ఆధ్వర్య ంలో చెన్నేకొత్తపల్లి మండలంలోని మహిళలకు 50శాతం సబ్సిడీతో 500 కుట్టుమిషన్లు ఎమ్మెల్యే సునీత మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫిన్స్ సంస్థ ప్రతినిధులు, వెలుగు విభాగం అధికారులు, టీడీపీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మరోవైపు చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాలకు చెందిన 80మంది ఐకెపి యానిమేటర్లకు సెల్ ఫోన్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితమైన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా సంఘాలను ఏర్పాటు చేసి.. వారు ఆర్థికం గా నిలదొ క్కుకునే విధంగా చేశార న్నారు. ఈ రోజు బ్యాంకులు ఎలాంటి షూరిటీలు లేకుండా లక్షల్లో రుణాలు ఇస్తున్నారంటే దానికి ముఖ్య మంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సహమే కారణం అన్నారు. ఇన్ఫిన్స్ సంస్థ ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో 8వేల మంది మహిళలకు 50శాతం సబ్సిడీతో కుట్టుమి షన్లు అందజేస్తోందన్నారు. వీటి ధర రూ.13,500లు కాగా రూ.6800లకే అందజేస్తున్నట్టు తెలిపారు. ఇన్ఫిన్స్ సంస్థ ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 50శాతం సబ్సిడీతో సైకిళ్లను పంపిణీ చేయడానికి అంగీకరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ఫిన్స్ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. మరోవై పు మహిళా సంఘాల సభ్యులు తాము తీసుకున్న రుణాలు సక్రమంగా బ్యాం కులకు చెల్లిస్తున్నారా లేదా అన్న అంశాలు తెలు సుకోవాలంటే చాలా కష్టంగా ఉండేదన్నారు. కొంత మంది డబ్బు చెల్లిం చకుండా మోసం చేస్తు న్నా ం న్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి యానిమేటర్లకు ఉచితంగా సెల్ ఫోన్లు అందిస్తున్నట్టు చెప్పారు. డిజిటల్ రికార్డుల నిర్వహణ, ఫోన్ల ద్వారా రుణాలు, గ్రూపు నిర్వహణ, పుస్తకాల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని రికార్డ్ చేసి ప్రభుత్వానికి పంపే విధంగా ఇవి ఉపయోగపడుతాయన్నారు. 15వేల విలువైన 5జీ ఫోన్లను ప్రభుత్వం అందిస్తోందని.. దీనిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

జనం మెచ్చిన జననేతకు జన్మదిన వేడుకలు

మడకశిర టౌన్ మే 4 ప్రభాతవార్త

జనం మెచ్చిన జననేత ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు అడుగడుగున నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు జన్మదిన శుభా కాంక్షలు తెలుపుతూ ఓ పండగల సంబరాలు జరుపుకున్నారు. సోమవారం పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుండి టీడీపీ కార్యాలయం వరకు దాదాపు 2,000 మంది తో నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు కలిసి అడుగడుగున గజమాలతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు స్వాగతం పలుకుతూ ఈలలు వేసుకుంటూ ఎక్కడపడితే అక్కడ కేకులు కట్ చేసు కుంటూ ఎమ్మెల్యే రాజు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపు కున్నారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరి సమక్షంలో పార్టీ కార్యాలయంలో 45వ జన్మదినం సందర్భంగా 45 కేజీల భారీ కేక్ కట్ చేసి జిల్లా అధ్యక్షులు,టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి అం దరికీ పంచి పెట్టారు. అనంతరం వృద్ధాశ్రమాల్లో భోజనాలు వడ్డిస్తూ, పేదలకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి సంక్షేమం కోసం ప్రతి క్షణం పరితపించే వ్యక్తి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తెలుగుదేశం పార్టీ కోసం అహర్ని అస్సలు కష్టపడి ఈ స్థాయికి చేరిన వ్యక్తి ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ : నా జన్మదిన వేడుకల్లో ఐదు మండలాల నుండి ఇంత పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొని నా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు శిరస్సు వంచి మీకు అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతు న్నానని పేర్కొన్నారు . ఏ కష్టం వచ్చినా మన నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిక కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. జిల్లా కార్యనిర్వా హక కార్యదర్శి రాధాకృష్ణ. క్లాస్ వన్ కాంట్రాక్టర్ జయప్ప. మాజీ సర్పంచ్ చంద్రప్ప. మాజీ మున్సిపల్ చైర్మన్ రాధమ్మ నరసింహ. మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్. ఐదు మండలాల కన్వీనర్లు. ఐదు మండలాల సింగల్ విండో అధ్యక్షులు. మాజీ కౌన్సి లర్లు. జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప. గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్. జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర. అన్ని శాఖల అధికారులు, బిజెపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నాయకులకు మహిళలకు కార్యకర్తలకు ప్రజలకు విక్టరీ సింబల్ తో కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే రాజు

నాయకులు కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాజు

మున్సిపాలిటీలో భారీ ఆర్థిక అక్రమాల ఆరోపణలు

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు - మున్సిపల్ నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారుల ఆరా - మాజీ చైర్మన్ తలారి రాజ్‌కుమార్ హయాంలో అక్రమాలు జరిగినట్లు విమర్శలు - రూ.20 నుంచి రూ.30 కోట్ల వరకు నిధుల అక్రమ బదిలీలపై అనుమానాలు

కళ్యాణదుర్గం, మే 4, ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ నిధుల దుర్వినియోగం, అక్రమ బదిలీలకు సంబంధించిన వ్యవహారంపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ ఫిర్యాదుతో స్థానికంగా రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు, గత పాలకవర్గం కాలంలో మాజీ మున్సి పల్ చైర్మన్ తలారి రాజ్‌కుమార్ హయాంలో మున్సి పల్ నిధులను ప్రైవేట్ బ్యాంకులకు మళ్లించి ఆర్థిక అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. సుమారు రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు నిధుల లావాదేవీల్లో అవకతవకలు జరిగినట్లు ప్రచారం సాగుతోంది. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతా ధికారులు ప్రాథమిక స్థాయిల ో సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యే స్వ యంగా ఫిర్యాదు చేయ డం తో మున్సి పాలిటీలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలపై అధికారికంగా పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. దర్యాప్తు అనంతరం నిజానిజాలు బయటపడనున్నాయి.

క్యాప్షన్ కే ఎల్ డి 6: అవినీతి ఆరోప ణలతో విమర్శల పాలవుతున్న కళ్యాణదుర్గం మున్సిపల్ కార్యాలయం

పిజిఆర్ఎస్ అర్జీలను అత్యంత నాణ్యతగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ మే 04 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, ఆనంద్, డిపిఓ నాగరాజునాయుడు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 405 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరం అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఆయా శాఖల అధికారులు గడువులోపు అర్జీలను పరిష్కరించడం చేయాలన్నారు. ప్రతిరోజు అర్జీలను మానిటర్ చేయాలని, గడువు తీరకముందే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసయాదవ్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

వివాహ నిశ్చితార్థ శుభ కార్యక్రమంలో శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

వివాహ నిశ్చితార్థ శుభ కార్యక్రమంలో శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

నంబులపూలకుంట, మే 4 ప్రభాతవార్త

గాలివీడు శ్రీనాథ్ ఫంక్షన్ హాల్‌లో ఎన్.పి.కుంటా మండల టీడీపి నాయకులు దండే.రవి శంకర్ కుమార్తె వివాహ నిశ్చితార్థ శుభ కార్యక్రమానికి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, టీడీపీ నాయకులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వైవాహ జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత


సికెపి౦6 : సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, మే 04 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు సోమవారం పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 5మందికి రూ.2లక్షల 90వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడూ లేని విధంగా నియోజకవర్గంలో సీఎం ఆర్ఎఫ్ సాయం అందిందన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారన్నారు.